

# తప్పెవరిది?

ఆ రోజు ఫస్ట్ తారీఖన్న సంగతి గుర్తుకు రాలేదు. 'దీపావళి కథల'పోటీకి ఆఖరి రోజు దగ్గర పడుతుందని చక చక రాసుకు పోతున్నాను, తలుపు దబా, దబా బాదిన చప్పుడయింది. రోడ్డు మీదున్న కొట్టుగది. అసలే లారీల రొదతో ఊపిరాడదంటే ఇత నెవరా, అని తలుపు తీశాను. ఆ వరసన కట్టిన కొట్టుల యజమాని, నా గుండెలో రాయి పడింది.

"మి ....మీరా:"

"ఆఁ...నే నేనయ్యా.మూడునెలల అద్దె రోజు ఇవ్వకపోతే అసలీ ఇంట్లో ఉండ నికి వీలు లేదు." అన్నాడు. రెండు లనుండి నా వాయిదాలు నిలబెట్టుకోలేని ు ఏం చెప్పలేక పోయాను.

"అలా బెల్లం కొట్టిన రాయిలా ుంటావేం?"

"మీ రొక్కవారం గడువియ్యండి.." న్నాను యెండిన నోరు తడుపుకుంటూ.

"ఒక్కవారం కాదు, ఒక్కరోజు ఆగ య్యా." అన్నాడు కచ్చితంగా.

"నిజమండీ...పత్రిక ఆఫీసుకు ఉత్తరం రాశాను నాకు రావల్సిన పారితోషికం త్వరగా పంపమని, తప్పక పంపుతారండీ."

"పత్రికల వాళ్ళు పంపిన పారితోషి కంతో అప్పులు తీరుస్తావటయ్యా వెర్రి నాయనా...." గార పళ్లు బయట పడేలా నవ్వాడు. "ఈ రాతలకంటే హాయిగా కోమటికొట్లో పద్దులు రాయవయ్యా బాగు పడతావ్."

"అయ్యా....అయ్యా....పద్దులు రాసే పని ఇప్పించండి పుణ్య ముంటుంది," అన్నాను.

"ఓ పతనమైతే విమర్శించి, వెలివేసి బాధించే సంఘం ఆ స్త్రీ అలా పతన మ ందుకు దారి తీసిన పరిస్థితుల గురించి ఎందుకు పట్టించుకోదు? వ్య వారి అని నిందించటం వరకే తెలుసు గాని, అలా నిందించబడ్డ వ్యక్తి మన లోగల ఆశలూ, ఆశయాలూ ఎంతమందికి తెలుసు?"

"బావుందయ్యో. .... తాటికా ులు తెచ్చాను అంటే తలకేసి కొట్టుకో ట్టు నీలాంటి వాడు." కోపంగా లేచాడు

"ఇదే ఆఖరు వాయిదా. ఇకమళ్ళీ ..."

"అబ్బే .... మళ్ళీ వాయిదా ంటే సామాన్లు బయట వేయండి." అ ను. అప్పటికా ఆపద తప్పినందుకు ంబర పడుతూ. అతను గొడుగు గట్టిగా ప కుని వెళ్ళిపోయాడు. ఈసారి తప్పక ప కాధి పతులమండి జవాబు రావాలి. ట్టిగా రాశాను. బి. ఏ. పాసయి ఇంట్లో పెత్తి పొడుపులు భరించలేక ఇల్లు వదిలి సంవత్సరం అయింది. వాంటెడ్ లమ్స్ చూట్టం,ఏదో రాసి పత్రికలకు పంప ఆల వాటయింది .ఏ ఆఫీసుకు వెళ్ళినా రి ుండే షన్లే కావాలంటారు. కొన్నాళ్ళు ండ్స్ ఇళ్ళ అరుగులమీద గడిపాను, ఒకటి రెండు కథలు అచ్చయినాక, ధైర్య ాగది తీసుకున్నాను. రాత్రిపూట రేల్వే షన్లో సామాన్లు మోస్తూ,కాగితాలు కొంటు ్నను. హోటల్ ప్రొప్రయిటర్ సుబ్బ య్యకు ఇంగ్లీష్ నేర్పినందుకు ఒకపూట తిండి దొరుకుతుంది. నా లాంటి పట్ట ద్రులు దేశంలో కోకొల్లలు. మళ్ళీ వచ్చి పెన్ను పట్టుకున్నాను. తలుపు చప్పుడ ంది. విసుగ్గా లేచి తలుపు తీశాను. పో మాన్ నిల్చున్నాడు. నాకు ప్రియురాలిని ాచిన ప్రియుడికి కలిగినంత ఆనందం క గింది. కవరును చూచి మరీ ఆనందపడిపో ాను.

అతని చేతిలోనుంచి లాక్కు న్నట్టే తీసుకుని చించాను. నా చేతులు ఒణక సాగేయి. నాస్వంతంగా సంపాదిం నది... ఆనందం, ఆవేశం.... ఏదోగా ఉంది. ఉత్తరం విప్పాను. నా ఉత్సా ంపై చల్లటి నీళ్ళు చిలుకరించి నట్టయిం .

శ్రీ కృష్ణగార్కి,

ఇక పై మా ఆఫీసుకు ఉత్తరా రాసే టప్పుడు కాస్త సభ్యతగా రాయ . మీ కథకు పారితోషికం పంపాము... అపైన చదవాలనిపించలేదు. ఉత్తరానికి పిన్ చేసిన చెక్కు విడదీశాను, ఇరవై రూపాయల చెక్కు ...మిగతా సంగతులెలా ఉన్నా అరవై రూపాయల అద్దె....నా కాళ్ళు చేతులు చల్లబడ్డాయి.

గడువు తప్పకుండా ఇంటి యజమాని వచ్చాడు, ఇల్లంతా వెతికితే తనకు కావల్సిన వేమన్నా దొరుకుతాయేమోనని చుట్టూ కలయ చూచాడు. ఆ తరువాత, నేను సర్ది పెట్టుకున్న చేతి సంచిని కసితీరా వీథిలోకి గిరాటేశాడు. నేను బయట నిల్చుని అసహాయంగా, కర్ణ కఠోరంగా వినిపించే అతని వాగ్బాణాల కోసం చెవులు అప్పగించి నిల్చున్నాను. బర్రుమనే శబ్దంతో పాటు, మృదువయిన కంఠం వినిపించింది.

"ఏమిటది!"

ఉలిక్కిపడి చూచాను. తళ, తళ లాడే ఆకుపచ్చ అంబాసిడర్ కారుంది. దాంట్లో నుండి, దివి నుండి భువికి వచ్చిన దేవ కన్యలా ఉన్న స్త్రీ దిగింది,

"అమ్మా....క్షమించాలి...." చేతులు నులుముకున్నాడు మా ఇంటి యజమాని. తన కోప కారణం వివరించాడు, ఆవిడ గాగుల్స్ తీసి ఒకసారి తీక్షణంగా అతని వంక చూచి క్రిందికి వంగింది. నా గుండెల్లో రైళ్ళు పరుగెత్తసాగాయి. ఆ సంచీ విసరి నా ముఖంపై కొట్టదు కదా! ఆశ్చర్యం! ఆమె అపురూపంగా క్రింద పడిన నోటు బుక్కు యెత్తింది. గబగబా పుటలు తిప్పింది. ఆమె ముఖం ప్రఫుల్లం కావటంచూచి నాకు ధైర్యం వచ్చింది ఆమె తన పర్స్ తీసి అద్దె యిచ్చేసింది.

"చూడండి మిస్టర్...."

"కృష్ణ...."

"యెంత మంచి పేరు! మిస్టర్ కృష్ణా! ఈ డబ్బు మీకు ఉచితంగా ఇస్తున్నానని మాత్రం అనుకోకండి...." తన కారులోంచి ఓ చిన్న కార్డుతీసి ఇచ్చింది నాకు.

## మాదిరెడ్డి సులోచన

"ఈ అడ్రసుకు రండి. నాకు ట్యూషన్ చెబుదురుగాని .... అయ్యా...." ఇంటి యజమాని వైపు తిరిగింది. "ఇకమీదట ఇలాంటి మర్యాదలు చెయ్యవద్దు ..."అని కార్లో కూర్చుని దబ్బున కారు తలుపు వేసుకుని, స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయింది. ఆ క్షణంలో ఇంటి యజమానిని అమాంతం కావిలించుకోవాలనిపించింది.

"ఇంత మంచి స్నేహితురాలున్నదని చెప్పలే దేమయ్యా!" అంటూ యెంతో వినయంగా, సంచీ తెచ్చి గదిలో పెట్టి వెళ్ళిపోయాడు. నా ఆనందం చెప్ప తరం కాదు. యెవరెస్ట్ యెక్కినంత ఆనందం కల్గింది. అప్రయత్నంగా కార్డు వంక చూచాను. "మోహిని....శ్రీవిల్లా...."అబ్బ యెంత చక్కని పేరు! తలుపు వేసుకుని కళ్ళు మూసుకున్నాను. మోహిని...నిజంగా మోహినే! ఆలావణ్యం వర్ణించ తరమా లతలాంటి శరీరం, బంగారపు వన్నె రంగు, మీనాలవంటి కళ్ళు....అన్నిటికంటే అందమైన చిరునవ్వు .... అలా ఆలోచిస్తూ యెప్పటికో నిదురబోయాను.

మర్నాడు బట్టలు ఉతుక్కుని, చేత్తోనే ఇస్త్రీలా వత్తి వేసుకుని శ్రీ విల్లా చేరుకున్నాను. అధునాతనమైన మేడ, చుట్టూ పూదోట చూచి గేటు దగ్గరే ఆగిపోయాను. ఆ ఇంట్లో పనివారు కూడా నా కంటే శుభ్రంగా వుంటారేమో....

"రండి....అక్కడే ఆగిపోయారేం?"

తలెత్తి చూచాను, ఇంటిముందు పోర్టికోలో మోహిని నిల్చుంది. పాల నురుగు లాంటి బట్టలలో శ్వేత సుందరిలా ఉంది.

"నమస్తే...." అంటూ, ధైర్యంగా ముందుకు నడిచాను. ఆమె డ్రాయింగ్ రూమ్ దేవేంద్ర భవనంలా వుంది. నా కాలు పెడితే కార్పెట్టు నలిగి పోతుందేమో అన్నంత నెమ్మదిగా కూర్చున్నాను. పని మనిషి కాఫీ తెచ్చింది.

''తీసుకోండి'' నేను పరవశంగా ఆమెను చూస్తూ కాఫీ సిప్‌చేయ సాగేను. ఆమె అడిగిన ప్రశ్న లన్నింటికి ఓపికగా జవాబు చేప్పాను. ఆవిడే ఉపాధ్యాయిని నేనే శిష్యుడిని అనిపించింది.

''ఇన్ని ప్రయత్నాలు చేసికూడా ఉద్యోగం సంపాదించలేకపోయారన్నమాట. ఓ సారి ప్రయత్నించండి, ప్యారి అండ్ ప్యారి కంపెనీకి వెళ్ళండి"అన్నది చిరునవ్వుతో.

''అలాగే...మీకు ట్యూషన్ చెప్పా లన్నారు''అన్నాను.

''అవును కృష్ణా....ఇంగ్లీషు చెప్పా నా పేరేనా అన్నంత మధురంగా ఉచ్చరించింది.

''తప్పక చెబుతానండీ.... ఈ పుస్తకాలు తెప్పించండి'' జేబులోంచి కాగితం తీసి, ఓ పది పుస్తకాల పేర్లు రాసిచ్చాను

''మంచిది. మీతోనేను చనువుగా ఉండమని పేరుపెట్టి పిలిచినా, మీరేమో, మీరు మీరు...అంటున్నారు'' అన్నది, కినుకగా నాకు యెందుకో మోహిని చాలా దగ్గర మనిషిగా ఆత్మీయురాలిగా కన్పించింది. ఆమెతో మాట్లాడిన అరగంటలో సంకోచాలన్నీ యెగిరిపోయాయి. 'మోహినీ అని పిలవగలిగాను.

మర్నాడు ప్యారి అండ్ ప్యారి కంపెనీకి వెళ్ళాను. నా పేరు అడిగి, వెంటనే అప్పాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. నా ఆనందం వర్ణనాతీతం. అక్కడ మోహిని ఉంటే ఆమెను ఎత్తి గిర గిరా తిప్పాలనిపించింది. సాయంత్రం వెళ్ళి మోహినికి యెన్నో చెప్పాలనుకున్నాను కాని నా హృదయము మూగ బోయింది. ఆమే మాట్లాడించి, వంద రూపాయల బట్టలు కుట్టించుకోవటానికి ఇచ్చింది. మా పాఠాలు చక్కగా సాగేయి. మోహిని నెల రోజులలో రాయటం నేర్చుకుంది. క్రొత్త బట్టలలో నా అందమే మారిపోయిందట. అందరూ నావంక చిత్రంగా చూస్తుంటే అసూయాపరులనుకుని నవ్వుకున్నాను. ఉదయము రాసుకునేవాడిని. పది నుండి అయిదు వరకు ఆఫీసు పని, ఆరునుండి యెనిమిదివరకు మోహినికి పాఠాలు చెప్పటం, అక్కడే భోజనం చేసి ఇంటికి వచ్చి, ఏదో చదివి నిదురబోయే వాడిని, మొదటి జీతం అందుకున్నప్పుడు నాకు కల్గిన ఆనందం మరిచి పోలేనిది. ఆ ఆనందానికి కారకురాలయిన మోహిని పట్ల ఆరాధన పెరిగింది. స్వీట్ తీసుకుని వెళ్ళాను.

''ఏమిటిః''

''స్వీట్ ....''అన్నాను.

''ఆఁ....'' నోరు చాపింది. ఆమే అంత చొరవ చూపితే, మొగవాడిని నాకేం? వెంటనే కోవాబిళ్ళ ఆమె నోట్లో కుక్కాను. ఆమెకూడా మరొకటి తీసుకుని నా నోట్లో పెట్టింది. క్షణం ఇద్దరి కళ్ళు కలిశాయి. ఆమె కళ్ళు వాలిపోయాయి.

"మోహినీ!" అప్రయత్నంగా ఆమెను నా చేతులలోకి తీసుకున్నాను.

''కృష్ణా!'' నా భుజం పై వాలిపోయింది. ఆమె ఒంటికి రాసుకున్న పారిస్ సెంటు నా నాసికా పుటాలను తాకింది. ఒక్కసారి నిద్రాణమైన యవ్వనము మేల్కొన్నది. ఇంతవరకేనాడు ఆలోచించని కోర్కెలు కన్నుమన్నాయి. నా చేతుల్లో నలిగిపోతున్న మోహిని కళ్లల్లోని మెరుపు చూచి, పరవశించిపోయాను. ఆమె ముఖం, మెడ తమకంగా చుంబించాను. అనుకోకుండా మోహిని ఒక్కసారి నన్ను దూరంగా నెట్టి చరచర గదిలోకి వెళ్లిపోయింది.

''మోహినీ!''

''కృష్ణా....వెళ్ళిపో....ఇప్పుడు వెళ్ళిపో....'' అన్నది ఒణుకుతున్న కంఠముతో. ఒక్కసారి నిదురలేచినట్టు అయింది. వేగంగా మేడ దిగి వీధిలో పడ్డాను.

''భలే ఛాన్స్‌రా ...'' నా వెనుక ఎవరో అనుకుంటున్నారు. తిరిగి చూచాను. వాళ్ళు మాట్లాడక వెళ్ళిపోయారు. గది చేరినా, ఇంకా మోహిని స్పర్శానుభూతి నన్ను వదలనే లేదు. ఆప్యాయంగా భుజం తడుముకున్నాను. మర్నాడు నా ఉద్యోగం సంగతి తెలుపుతూ నాన్నకు ఉత్తరం రాసి వందరూపాయలు మనియార్డర్ పంపాను. ఒక పత్రికాధిపతి నుండి ఉత్తరం వచ్చింది. తను ఏదో ప్రత్యేక సంచిక వేస్తాడట, నా కథ కావాలని. రఫ్ కాపి ఒక నోటుబుక్కులో రాశాను. ఆ నోటుబుక్కు మోహిని దగ్గరుండిపోయింది. మోహిని దగ్గరకు మరో వారంవరకు వెళ్ళొద్దనుకున్న నా నిర్ణయము సడలిపోయింది. ఆ సాయంత్రమే వెళ్ళాను. మెట్లు యెక్కుతుంటే నా కాళ్ళు వణకసాగేయి. క్షమార్పణ చెప్పుకోవాలి అనుకున్నాను.

''రా....కృష్ణా....'' మోహిని ఎదురు వచ్చింది. ఆమె ముఖం యెప్పటిలా ప్రశాంతంగా వుంది. వెళ్ళి సోఫాలో కూర్చున్నాను. వెంటనే వచ్చి సోఫాలో నా ప్రక్కన కూర్చుని, నా ఒడిలో తల పెట్టుకుని పడుకుంది.

''మోహినీ....''

నా తల వంచుకుంది. అప్రయత్నంగా ఆమె పెదవులు నా పెదవులను నొక్కివేశాయి. కాసేపటికి నేను తల పైకి యెత్తాను.

''మోహినీ! నీ కిది న్యాయమా!''

''న్యాయం, అన్యాయం ఆలోచించ లేదు కృష్ణా. నాకు కావల్సిన మధురానుభూతి పొందాను. ఇంతకుమించి నువ్వేం కోరవద్దు. అది నీ శ్రేయస్సు కోరి చెబుతున్నాను.'' అన్నది మృదువుగా నా చెంపలు రాస్తూ. అది సాధ్యమా!

''అలా అయితే ఇక్కడికి రాను.'' అన్నాను.

''ఉహూ....నువ్వు రాకుంటే నేను బ్రతుకలేను.'' అన్నది. ''నువ్వు ఉండ లేవు....''

''ఈ రోజు నిన్ను చూడాలనేం రాలేదు.''

''మరెందుకో!''

''నా కథల నోటుబుక్కు నీ దగ్గరుండిపోయింది. అది తీసుకుపోదాం అని....''

''అలాగా! కృష్ణా నీకు తోచింది రాయటమేనా! వెనుకా, ముందు పరిస్థితులు ఆలోచించవా!''

''ఏం ఆలోచించాలి.''

'' 'చీడ పురుగులు' అంటూ వేశ్యలను దుయ్యబడుతూ రాశావ్....వారు అలా యెందుకు మారారంటావ్?''

''పొగరు....మదం....''

క త్తిరించి గిరజాలు తిరిగిన సరచజుత్తూ, బొటనవేలు గోరుకొరుక్కు బా, బొద్దుగా ముద్దుముద్దుగా తల్లి వేపు చ స్తోంది పాప. పొడుగుకర్ర ఒంటిచక్ర తోపుడుబండి మీద రంగురంగుల సీతాకో లుక, వుండి వుండి యినప రెక్కలా స్తూ గణగణ మంటోంది.

కొంటెచూపులు చూస్తో పాప.

కమల మొహంలో పులక నవ్వు చిగురిస్తోంది.

పాపబుగ్గలు సొట్టలు బ తున్నాయి.

"గుంటపాపా! .... గ డె గడగడ లాడిపోయిందే ...." చిర రలాడుతూనే నవ్వేసింది కమల.

గణగణ బండికింద పడే తల్లి ఒళ్లో దూకి కూరుకుపోయింది పా .

"ఫోను రింగవుతే.... నీ ం మమ్మీ?... ఎందుకలా తుళ్ళిపడ్డావ్?. బయంవా?"

"నాకేం .... అబ్బే న ం భయం?" అంటూ తడబడిపోయి ". నకేం...మన కేం భయంవమ్మా ...." అ కమల.

"మరెందుకంత కోపం చూసేవ్ నా వేపూ?....నీ జట్టుండనుపో

"పోతేబోవే.... నాకేం భయంవా?... నన్నేం జడిపిస్తావా?... క పున పుట్టిన గుంటముండ కూడా బెద పే" పాప బుగ్గ చిదిమి ఓ పోటు పొ ంది.

"మమ్మీ" గారాలుపో తల్లి మెడ మీద చేతులు పెనవేసి గోవ ా వుయ్యాల లూగింది పాప.

"ఓ పప్పీ!...మై బేబీ ...మై లవ్లీ రోజ్" రెండు చేతులతో మెత్తి పాపని ముద్దాడింది కమల.

రెక్కలు విప్పే తెల్లగు బీ మొగ్గలా, హంసబాలలా గాలిలో ్న చేతులూ కొట్టుకుంటూ పకపక నవ్వి ి పాప.

పచ్చని పట్టు పొలా ు జలజల లాడించి, తొగరు తోకను విలించి చట్టు క్కున ఆగి చూసింది మె ురుగా మేజా మీద పీటి కుండులో పసిడి ంనం.

గుమ్మన యెగిరే ఫి గుంపులా సోఫామీద తాగూరు స్టే ర్డ్స్-పద్యాల రెక్కలు రెపరెప లాడించే

"పాపా!"

"ఏం...మమ్మీ..."

"నా మంచి పప్పీవికదూ..."

"ఓస్... యింతేనా"

"కాదమ్మా"

"అబ్బ!...మరేంటి మమ్మీ?"

"యీ నాలుగు రోజులూ... సద్దు మణిగేదాకా... ఎక్కడికీ వెళ్ళవుకదూ?.. కేబిన్ దాటి రోడ్డు మీదకి పరుగులెత్తు తున్నావట..."

"ఏం వెళ్తేయేం?" అమాయకంగా చూసింది పాప.

"మూకజనం... మీదపడతారు...చంపు తారు..."

"అన్నీ అబద్ధాలే...తుపాకీల వాళ్ళే చంపుతారు .... మా బళ్లో పా ప ని చంపేస్తే...మూకే మోసు కెళ్లేరు... ఆ పాపెంత మంచిదో..."

"ఆ మూక సంగతి నీకు తెలీ దమ్మా..."

"తుపాకీల వాళ్ళని చంపేస్తాను...వెధ వలు...మా పాపని చంపేసేరు..."

"షటప్... పాపా... యిదే చెబు తున్నాను... యి ల్లు దా టి కదలడానికి వీల్లేదు..." కళ్ళెర్రజేసింది కమల విసు క్కుంటూ.

"ఏం మమ్మీ...ఎందుకంత కోపం... ఏం చేసేను మమ్మీ..."

"నే చెప్పినట్టు విను ..నోక్వెశ్చన్స్... అంతే...అబ్బబ్బబ్బ!" విసుక్కుంది కమల.

బిక్క చ చ్చి పో యి క్వెశ్చన్ మార్కులా బుంగమూతి పెట్టుకుని కసిగా నేలని ఒక్క తాపుతన్ని లోపలికి జారు కుంది పాప.

మూడు రోజుల క్రితం...

వీధి దీపాలార్పేసి, చీకట్లో సినీమా హాలు బాల్కనీలోంచి సెర్చిలైటు వేసి మరీ తుపాకీగుళ్ళు కురిపించేరు. అధికారం కిరాతకాన్ని అధిక్షేపిస్తూ నడివీధిలో బారులు బారులుగా తిష్టవేసుకు కూర్చుని నినాదాలు చేస్తున్న అమాయక జనం తెల్లబోయి చెట్టుకో పిట్టగా చెదిరిపోయేరు. తప్పుకోలేని కుర్రకారు రక్తాలు కక్కు కుని కుక్కల్లా బూడిదలో పొర్లాడేరు.

పట్టుమని పదిరోజులేనా నిండని కొత్త పెళ్ళికూతురి పచ్చతాడు పుటుక్కున తెగి పోయింది. కరకురాయి తగిలి పాలకుండ భళ్ళనపగిలి పోయింది. పసతుకాయలు రాలిపోతున్నాయి.

అట్టుడికి పోయింది వూరు. హోరు హోరు మంది పూరవతల సముద్రం. జాం జామ్మనిలేచి పోయింది వూళ్ళో జన సముద్రం.

పోలీసు వేన్లూ, పోస్టాఫీసులూ భగ్గు భగ్గున నుసైపోయేయి. ఆఫీసులూ ఆస్ప త్రులూ, కోర్టులూ కాలేజీలూ, బస్సులూ బజారులూ, కంపెనీలూ కర్మాగారాలూ అన్నీ బంద్దై పోయేయి.

అగ్నిగుండం ఆవులిస్తోంది.

"హమ్మో నాపాప...నా పప్పీ...మైదా ర్లింగ్ పప్పీ..." గుండెల కదుముకుంది కమల.

తోచడంలేదని లెక్చరర్‌గా జాయిన యింది. పోయ పాఠాలు చెప్పుకోకుండా కాలేజీలు మూసేసేరు. ఆయన లేబరేటరీకి వె ళ్ళి పో యే రు. గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంది. గణగణ లాడింది ఫోను.

"హలో ... ఎవరూ?... హూయీజ్ స్పీకింగ్?" అడిగింది కమల.

"యింజినీరు గారున్నారా?"

"లేరు ... లేబ్‌లో వున్నారు ... ఏం యెందుకూ?... మీ రెవరూ? ... హల్లో మిమ్మల్నే...ఎవరండీ మాట్లాడేదీ?"

"ఎవరా?... నేనూ.... నేనే కాదు.... మేం... మీరెరగరు....

"ఎవరో చెప్పరాదూ?"

"చెప్పమంటారా?..మేవూ..మేవూ.. విద్యార్థులం ...కార్మికులం...ఎన్జీవోలం... లాయర్లం....డాక్టర్లం...ఎవరంవని చెప్ప మంటారండీ....జనం ...అంతా మేంవే."

"అయితే యేంవంటారూ?"

"మీవారి కో మనవి",

"ఏంవిటదీ?"

"కొంచెం సానుభూతి చూపించి మాతో కలవమనీ...మా గోల వినమనీ.."

"మా వారూ కార్మికులే....ఏం సుఖ పడిపోడం లేదులెండి...మా గోలెవరు వింటారు?"

"బ్రతుకు తీపితో తుపాకీలుచూసి భయపడి పారిపోయినంత మాత్రాన అలా పారిపోయిన వా గోడు వెనక ధర్మం లేనట్లేనా? తుపాకిదేనా న్యాయం? తుపాకీ చూసి నో ం మూసుకొంటే గొడవలు లేనట్లేనా? ఇదేనారామరాజ్యం?"

## యం. రామకోటి

"మీ వారు... కార్మికులా!"

"ఏం కాదా?" రెట్టించింది కమల.

"అహఁ...సరే అయితే మరీమంచిదే. లేబ్‌లోంచీ యూనిట్లలోంచీ ఆపరేటర్ల నందరినీ పంపించెయ్యమనండి... వారినీ వచ్చెయ్యమనండి.... ఒక్కరోజు షట్‌డౌ నవుతే చాలు... ఢిల్లీ గోడలు గజగజలాడ తాయి!"

"ఉద్యోగం పీకేస్తారు.... మీకేం కబుర్లు చెబుతారు."

"మా వెప్పుడో పీకేసేరు...."

"అది మీ కర్మం... మేఁవేం చేస్తాం.. మీతోబాటే మమ్మల్నీ నెత్తిమీద చెంగేసుకు పొమ్మంటారా. మాకేం కర్మం?"

"మర్యాదగా మాట్లాడండి మేడం"

"ఏం బెదిరిస్తున్నారా?"

"లేదు నిజం చెబుతున్నాం.... ఉప్పెన ముంచుకొస్తుంటే మీ ధీమాని చూసి ముచ్చట పడుతున్నాం."

టక్కున ఫోను దించేసేరు. నివ్వెర పోయింది కమల.

ఫేక్టరీచుట్టూ మనుషులు గోడ కట్టే సేరు. రోజు రోజంతాలోపల జైలయి పోయింది. డ్యూటీలు మారలేదు. ఏ క్షణాన యేం ముంచుకొస్తుందో అని బితుకు బితుకుమంటూ బెదురు చూపులు చూస్తున్నారు.

తుపాకీలు పేలేయి, లాఠీలు రివ్వురివ్వు మన్నాయి, బుర్రలు పగిలేయి, గాజులు చిటిగేయి, రక్తం చిమ్మింది. చెల్లాచెదురై పోయింది మనుషుల గోడ.

హమ్మయ్య అనుకుంది కమల. అను కుందిగాని లోలోపల కలవలబడుతూనే వుంది, పగబట్టి ఆయన్నేం చేస్తుందో దిక్కుమాలిన మూక, రోజు రోజూ యెవరో ఒకరు ఫోన్లో బెదిరింపే.

ఆయన లేబలేటరీకి పుష్టి కట్టేసేరు, పాపకి బడిలేదు. మాటిమాటికీ అక్కడికీ ఇక్కడికీ పరుగులు. అన్నీ దీనికేకావాలి. వద్దే అంటే, ఏం అని సవాలక్ష ప్రశ్నలూ. ప్రాణాలు తోడేస్తుంది గుంటపాప. అసలే బెదిరి చస్తూంటేను.

ఫేను బర్రుబర్రున తిరుగుతోంది. చిందిన రక్తాన్ని చిలుకుతోంది.

ఫేక్టరీ గొట్టం సుఁయ్ సుఁయ్ మంటోంది. చిమ్మిన ఉసురుని ఆవిరి చేసే స్తోంది. కోరగా చూసి పసిడిమీనం వుండి వుండి మొప్పలు వుబ్బిస్తోంది.

గాజు గోడల్లోంచి బెదురు బెదురుగా చూసింది కమల.

ఇంటి ముందు మందారం గుండె పగిలి రక్తం కక్కుకుంటోంది. తెల్ల కుచ్చెళ్ళు పోసుకుంటున్న తలచెడిన పడుచులా, గాలి వాటుకి నందివర్ధనం తెలిరెక్కలు విదిలి స్తోంది. ఎగబారే మంటలా కోడిజిత్తుపూలు ఎర్ర ఎర్ర నాలికలు మెదిలిస్తున్నాయి.

కక్షగట్టేరు వాళ్ళు...ఏం చెయ్యరు గదా!

ఆందోళన పడుతోంది కమల,

తుప్పుతుప్పుమని గెంతుకుంటూ నంది వర్ధనం రెక్కల్ని పొడుచుకు తింటోంది పిచ్చుక. బొద్దుగా కుచ్చుతోక యెత్తి, పిచ్చుకకి చూపించి బులిపిస్తోంది కొమ్మ మీద ఉడుత.

పాటలో రసం పొంగుతోంది. గుండె ఎండుతోంది. తేనె బొటబొట రాలి తీగ సాగుతోంది.

"అబ్బ!.... వాటే స్వీట్ సైట్" మురిసిపోతోంది కమల.

చెంగున యెగిరి పంజావిసిరి అందుకో బోతోంది కిందనున్న బొజ్జిపిల్లి. కీచుకీచు మని దాటేసింది ఉడత. తుర్రుమంది పిచ్చుక. దబ్బున కిందపడి మ్యావుమంటూ ఒళ్లుముడిచి అరిపాదం నాకుతోంది బొజ్జిపిల్లి.

తేనెసోన అర్చుకుపోతోంది. తీగ తెగి పోయింది,

"కసాయిముండా పిల్లి... ఎంత పని సింది!" నొచ్చుకుంది కమల.

"తేనెకుండ! చుట్టుకుని విషపునాగు! పొంచిపొంచి చాటుకాటు....హమ్మో!" ఆందోళన పడింది.

దొంగ దెబ్బ తియ్యరు గదా!

రోడ్డు దిగి ఫర్లాంగు నడవాలి సెక్యూ రిటీ కేబిను చేరాలంటే. గూర్ఖా వాడి తణికీ దాటుకోవాలి, అంతేనా - వాడుసరేనంటే మరో మూడు ఫర్లాంగులు కొండల మధ్య నడిచి నడిచి మలుపులు తిరిగి, కార్లూ, లారీలూ తప్పుకుని, లాన్లూ కంపెనీ వేన్లూ దాటి రావాలి తన బంగళాకు.

"ఆఁ...ఎవడి తరం మన జోలికి రావడానికి...పోలీసుల కావలా...తుపాకుల పహరా...మనకేం భయం" మళ్ళీ నిబ్బర పడుతోంది కమల.

"ఫోను రింగవుతోంది మమ్మీ...విని పించుకోవేం?"

"ఆఁ..." తెప్పరిల్లి "మళ్ళీజోకా... పిల్లగాళ్ నిన్నూ" అంటూ నవ్వుతూ చెయ్యి విసరబోయింది. కమల.

"లేదు మమ్మీ, ఫోనే- చూడు కావా లంటే"

"అవును సుమా" ఫోనందుకో బోయింది అంతలోనే యేఁవనుకుందో గజ గజ వణికిపోతూ ఆగిపోయింది.

"ఎత్తవేం మమ్మీ!" అదమాయించి ముందుకొచ్చి "హల్లో...పప్పీ స్పీకింగ్! హూ యీజిట్?" అంటూ "ఓ...రఘూ అంకుల్! మీరా!" అని రిసీవరుని చేతితో తుడిచి "రఘూ అంకుల్ మమ్మీ సీ కోసఁవే!" అని అందించింది పాప.

"హలో...మిస్టర్ రఘూ! మీరా రండి రండి- ఎక్కడినుంచి మాట్లాడుతున్నారూ? ఇంతేం కేబిన్ దగ్గరకొచ్చేసేరా! రండి రండి వెయిట్ చేస్తూంటాను" అంటూ రిసీవరు దించి "రమణమ్మా! బంగాళా దుంపలు తరిగి బజ్జీలువేలు- పాలు వెచ్చ బెట్టు, నేనొచ్చి నెస్ కలుపుతాను" పని మనిషికి పురమాయించింది.

పొద్దు వాలుతోంది. నీరె[..]లో మురిగి తేలిన ముంగిలి పచ్చపచ్చ[..] వెలుగుల జల్లులో కరుగుతోంది. పు[..]ప్పిన తెల్ల నెమలిలా నందివర్ధనం గా[..]ాటుకి జల దరిస్తోంది. కొమ్మ మీద పుడత కోతి కొమ్మచ్చులాడుతోంది.

"పచ్చని ముంగిలీ—వె[..]ని లోగిలీ... మనకేం" అనుకుంది కమ[..]

గుంయ్ గుంయ్‌మంది [..]జర్. తుళ్ళి పడిలేచింది.

"గుడాఫ్టర్‌నూన్ అంక[..] హౌడూ యూడూ?" అంటూ చేతిలో [..]టోయికారు మార్చుకుని గాజు తలుపు అ[..] సున్నితంగా లాగి తీసింది పాప.

"హౌ నైస్ టూ సీ [..]యూ పప్పీ... హౌ ఆర్యూ అబ్బో అప్పు[..] కార్లు తిప్పు తున్నావ్?" అంటూ బుగ్గ[..]మి ముద్దెట్టు కుంటూ లోపలిగొచ్చేడు ర[..].

"మాపప్పీ జీనియస్ .... ఏ(వను కున్నారు.. మెకానిజ(వంతా [..]పిపోయింది దానికి. వాళ్ళ డాడీకన్న [..]ుందు యిదే రెంచి పట్టుకు బయలుదేర[..]ంది షెడ్డు లోకి. అలా చూస్తుండండి ఎన్ని కార్లు తయారుచేస్తుందో...ఓ ఫే[..]కి పెడుతుం దిట." అంది కమల పాప[..] చేరదీసి బుజ్జ గిస్తూ.

బొక్కిపన్ను చూపించ[..] నవ్వుతోంది పాప, తల్లి ఒడిలో చిందు[..] తొక్కుతూ.

"టోయికార్లా?" అన్నా[..] రఘు యదా లాపంగా నవ్వుతూ.

"ఇంకా నయం.. లక[..] పిడతలా.. అవలేదు" అని చిన్న బుచ్చు[..]ని "దానికే( వండీ...మినీకార్లు చేస్తుం[..] చూడండి.. మనిషికో కారు.." అం[..] కమల సీరి యస్‌గా.

"బానాను., ఏదో అన[..]నుగానీ,...మీ పప్పీకేం.. జీనియస్సు [..]ండీ.."నవ్వే సేడు రఘు.

"ఎప్పుడూ నే రావడం [..]ేగాని, మీరిదే రావడం మా యింటికి..మె[..] మీ ఇంటి కొద్దామనుకున్నాను.."

"ఏం?..రాలేకపోయా[..]"

"అబ్బే ఏం లేదూ...కొ[..]త్త పుస్తకాలు కొన్నా రేవో(నని... బయల్దే[..] సరికి కారు ట్రబులిచ్చింది...మీ ఆవిడా పిల్లలూ బాగు న్నారా? తీసుకు రాలేకపోయేరా..."

"పుట్టింటి కెళ్ళింది..."

"ఏం...పండక్కా...?"

"అబ్బే...ఏం పండగండీ. స్త్రియి కులూ, జీతాల్లేవు. యిక్కడుండేం చెయ్యా లనీ..." వెఱ్ఱి నవ్వు నవ్వుతూ సోఫా మీద కూలబడుతూ డ్రాయింగ్ రూం నలు వైపులా చూసేడు.

అటువేపు డైనింగ్ టేబిలూ, కుషను కుర్చీలు ఇటు సోఫాలూ టీపాయిలూ. గోడలమీద రెక్కలు చాచిన చందనం కొంగల బారులూ, పింగాణీ కూజాలూ ప్లాస్టిక్ పువ్వులూ, రంగు రంగుల తెరలూ, ఫోనూ, ఫ్రిజిడేరూ కళ్ళు తిరిగి పోయేయి రఘుకి. హాలు మధ్యలో గాజు షోకేసుల్లాంటి అలమరాలు. పై అరల్లో మహా కవు లెందరో బూజుపట్టి బందీలై వున్నారు. కింద అరల్లో రంగు రంగుల బేండు మేళం బొమ్మలూ, రక రకాల పిట్టలూ.

"ఒకే జాతి పక్షులు గుమికూడతా యంటారు" అన్నాడు.

"అవును మరి" అరచేతిలో గెడ్డం ఆన్చి చూసింది కమల.

"కాని మీ యింట్లో...రక రకాల పిట్ట లెన్నో చేరాయి."

"ఓ...బొమ్మలా బలేవారే...." నవ్వే సింది.

"ఆర్టుకూడా సహజంగా వుండాలం టారు. అన్ని జాతుల పిట్టల్నీ ఒక్క సెట్టుగా పెట్టారు."

"ముక్కూ మొహ(వూ ఎరుగని జాతుల్ని కలిపి ఒక దగ్గరుంచడ(వూ..ఒక ఆర్టేనా?"

"నిస్సందేహంగా. అందులో మీ ఆర్టుని మెచ్చుకోవాలి...అయినా అదికూడా అంత అసహజం కాదులెండి..."

"ఏం...ఎందుకుకాదు?" అంది కమల.

"నేను మీ ఇంటికి వచ్చేనుగా."

"బాగా చెప్పేరు."

"కాని యెప్పుడూ ఇక్కడే వుండి పోతానా?"

"అదెలా పీలవుతుందీ?"

"మీ పిట్టలకి పీలవుతుంది" అన్నాడు రఘు.

"అవి బొమ్మలూ మరి..." అందికమల నవ్వుతూ.

"మీ చేతిలో బొమ్మలయి పోయేయి"

"అ( అలాగా...ఏం చమత్కారంగా మాట్లాడు తున్నారూ. అవిబొమ్మలే. అంత కన్న మరేం కావు."

"బొమ్మలకి కూడా గాజు పంజరా లున్నాయి మీ యింట్లో."

"లేకపోయినా యెగిరిపోవులెండి."

"మరైతే ఎందుకూ బందిఖానాలూ?"

"అందానికి."

"ఓ...అంతేనా. మీముచ్చటకేమో నను కున్నాను. అవసరం లేదన్నమాట. అంత నమ్మకం మంచిది కాదు."

"కాలికేస్తే మెడకీ, మెడకేస్తే కాలికీ మాటల్తో మందులు కొట్టేస్తున్నారు. మీతో మాట్లాడ గలం(వా?" అనేసింది కమల.

"తలుచుకుంటే మీ ముందు మేఁవెంత కమలగారూ?. దానికేం లెండి. ఎలా వున్నారు బాగున్నారా? ఏమిటి సంగ తులు?"

"ఏం బాగండీ బాబూ, చస్తున్నాం. దిన దిన గండం నూరేళ్ళాయుష్షులా వుంది మా బతుకు. ఉళ్ళో కెళ్తే యింటికి తిరి గొచ్చేదాకా నమ్మకం లేదుగదా...అబ్బబ్బ యెక్కడ పడితే అక్కడ కార్లు ఆపెయ్య డం, ఏదో ఒక గోల. జీతాల్లేవనుకుం టానూ. నాలుగు నెల్లాయి యిలా యీడ్చు కొస్తున్నారండీ బాబూ? పేపేక్కట్టు ఒక్క రోజు ఆలస్యం అయిందంటే గిజగిజలాడి పోతాం..."

ఇంత దూరం (యీ వేళప్పుడెందు కొచ్చేరూ? పైకి తేలడేం-అనుకుంటోంది కమల.

"అ(... మీకేవండీ. ఏదో అనాలని అంటారుగాని మీకూ మాకూ సాటా?" అన్నాడు రఘు.

"ఎంత చెట్టు కంతగాలి రఘూగారూ"

"ఆయన లేట్‌లో వున్నారా...వచ్చే టయిమయిందా?"

ఆయనకి పేస్తాడులా వుంది గేలం... ఏదో వుంది తేల్చెయ్యాలి అనుకుంది.

"అబ్బే! రారండీ. నైట్‌షిఫ్ట్. ఏ మాట్లాడాలా ఫోన్ చెయ్యండి'' అంది.

"ఫోనా...ఫోన్లో యెందుకు లెండి? నీళ్ళు నవిలేదు రఘు.

అన్నీ తెలుస్తుంది కూడా అవస వేవిఁటో కనుక్కోఁడేం? నోటితో చెప్పా అనుకొని మొహంలోకి చూసేడు.

కళ్ళు తిప్పేసింది కమల.

"ఏం స్ట్రైయికులో..ఏం గోలో..ఎం కొచ్చిన బాధ చెప్పండి. హాయిరంగా నుండకా?'' అంది.

"మాకేఁవేనా సరదానా చెప్పండీ. తోచక చేస్తున్నాఁవంటారా?'' బాధపడ్డా రఘు.

"మరెందుకండీ. కడుపులో చల్లకద కుండా పన్లు చేసుకోక?''

"ఏదీ కదలకుండా పన్లెలా జరిగిపో యండీ?''

"మాటలు బాగా నేర్చేరు'' పైట స కుంటూ నవ్వేసింది కమల.

"యీ బంగళాకి అద్దెంతిస్తున్నారు

"నూరు.''

"నూరా! వాట్! వెయ్యిచ్చినా వు దొరకదు.''

"అలా అనే దూరేం. ఊబిలో కూర పోయేం''తల పట్టుకుంది కమల.

"నిక్షేపంలాంటి బంగళా ఊబం రేవండీ?''

"అద్దె చవకటా, ఫర్నిచరూ, కరెం అన్నీ పదింతలు చేసి పెర్క్విజిట్సం ఆదాయంలో కలిపి యినకంటేక్సు గు స్తున్నారు. గూబ గుయ్ మంటోంది.

"ఎంతేవిఁటి?''

"నెలకి అరొందల జీతంలో కోసే న్నారు...'' ఉసూరు మంది.

"ఓస్ అంతేకదా. మీ టేక్సు పా లేదు నా జీతం. నే నెంత ఏడ చెప్పండి...''

"మీకేఁవండీ. మీరుఅన్నిటికీ అల పడిపోయేరు సర్దుకుపోగలరు.''

"మీరో...?''

"నెలకి అరొందలు తెచ్చేవిఁట దారుణం. రాత్రనక పగలనక రెక్క ముక్కలు చేసుకుని బండ చాకిరీ చెవఁటోడుస్తుంటే, కంపెనీవాళ్లు పారే



ముష్టి మూడు వేలు. దానికనీ దీనికనీ తెగ కోసి యిచ్చే సరికీ మా చేతికొచ్చేదెందుకు సరిపోతుందండీ? ఎందుకీ అవస్థ? నాళ్ళ యెదాన కొట్టడానికీ?" చెప్పుకుపోతోంది కమల.

"రెక్కలు ముక్కలే. ఎయిర్‌కండిషను లేబ్‌లోనే చెవఁటూడ్చడం!''నవ్వేడు రఘు.

"మీకు నవ్వులాటగానే వుంటుంది మరి నెలా కరొచ్చేసరికి గేసుండదు. బటరుండదు, ఏపిలు జ్యాసుండదు, కెచప్‌వుండదు వెధవ టోర్నవిటాకి కూడా కరువే. మా యిబ్బందులు మీ కెలా తెలుస్తాయండీ? ఫస్టు ముందు చేతిలో చిల్లరగవ్వాడక మేం పడే అవస్థలు...ఎంధుకులెండి చెప్పుకోవడం...''

ముందు కాళ్ళకి బంధఁవేస్తోందనుకున్నాడు రఘు. నవ్వుకున్నాడు.

"అందుకే మా యుద్ధం .... మాతో చేతులు కలపండి''అన్నాడు.

"కలవాలంటారా?''

"అదే మా మనవి.''

"ఎందుకు మీతో చెయ్యి కలపాలి?"

"సానుభూతి.''

"వీధిలో పడి యింత అల్లరి చేసే ముందు మాతో చెప్పేరా?....మా సలహా తీసుకున్నారా?...మా వెనక గూడుపుఠాణీ చేసి....మమ్మల్ని అల్లరిపాలు చేస్తూ.... మీతో చేతులు కలపమంటారా?...మాకెలా సానుభూతి వుంటుంది చెప్పండి?....మీలో మీరు సర్దుకుపోతా రనుకున్నాం...మీరేవైపోతే మాకేఁవండీ?...అయినా...కలిసుంటే కలదు సుఖం అంటారే...ఆ మాత్రం యింగితం లేదా...ఏవిఁటీ అల్లరీ?''

"ఈ సినీమా డైలాగులకేం లెండి కమలగారూ!..యీ విషయంలో కలిసుంటే కలదు దుఃఖం...పిడుక్కీ బియ్యానికీ ఒకటే మంత్రఁవా?''

"కాకపోవచ్చు....మీ అల్లరి మంత్ర వేవిఁటో సెలవియ్యండి'' వెటకారంగా అంది కమల.

"అల్లరికి మేఁవా కారణం?''

"మరెవరూ?''

"మీలాటి పెద్దలు''

"మేవా(...?'' అంది కమల ఆశ్చర్యపోతూ.

"ఆహా...మీరే...ముమ్మాటికీ మీరే... మీరే మమ్మల్ని అల్లరి పాల్జేసేరు...''

"మేఁవేం చేసేఁవండీ?''

"ఇలా వుండండలా వుండండన్నారు... సమస్య విషయానికి పోకుండా...''

"సమస్య మీరు మాకు బోధపడనిస్తున్నారా...ఒకటే గోల...దేశాన్ని కిష్కింధ చేసేస్తున్నారు...''

"సమస్య మీరు బోధపరుచుకో దలుచుకున్నారా అని...ఎందుకీ తలనొప్పని కప్పదాట్లేస్తున్నారు...''

"ఏవిఁటండీ అదీ..అంత తికమక..!"

"తికమకలు మీరు పెడుతున్నారు..., మా కోరికలు మన్నించడం మీకు ఇబ్బంది గనక..."

"కలిసివుండండన్నాం ... ఆ ...వరేనా తప్పనగలరా?"

"మేం కలిసేవుంటాం అన్నాం.... వాళ్ళే పొమ్మంటున్నారు...లేకపో చచ్చు దద్దమ్మల్లా పడుండమన్నారు...వ ...ర్లేం చెయ్యమన్నారు?...మా వుద్యోగా ...మా పిల్లల చదువులు....జ మా ఖ రు లు.... యిందులో అనేకం వున్నాయి.. ఒకటా రెండా...ఎలా బోధపర్చడం? ...కు తల నెప్పి....మీవి కంపెనీలు....మీకె బోధ పడతాయి చెప్పండి?....మీకేం స బంధం లేదు..మీవి గవర్నమెంటు చాకిరీ కావు.. మీరూ మీ కంపెనీలూ...మీ సోఫా ...రా, మీ బంగాళాలూ మార్పు రానంతకాల ...మీకు చీమ కుట్టినట్టేనా వుండదు.... సమ స్యతో మీకే సంపర్కమూ ...ు .... అంతేనా?...కొంచెం సానుభూతి ఆలో చించాలి కమలగారూ..." ముం...త్తే ఆవే శంలో తేలిపోతున్నాడు రఘు.

"మాటల పోగులు" అంటూ నవ్వేసి "ఆవేశంలో ఆలోచన నశిస్తుంద ...గారు" అంది కమల.

నిజమే కమలగారూ .... కా ఆలో చించనివారికి ఆవేశం రాదు...వా ఆలో చన నశించడమనేది వుండదు. క... ఆలో చించేవారికే అన్ని అనర్థాలూ..."

"ఇంతకీ .... యీ అల్లరంత యెవరి కోసం?" కొంటెగా చూసింది క...ల.

"మా కోసం ... నిలవ నీడక ...ం ... నడవ నేలకోసం..."

"మీరంటే? కార్మికులా కర్షక...?"

"మేం కాం సరే....మీరా?...డండి కమలగారూ..వాళ్ళంతా మాతోనే ...న్నారు. వాళ్ళ నాయకులే దూరంగా వున్నా..."

"ఇవన్నీ యెందుకు లెద్దురు ఏదో సద్దుకుపోవాలి" అంది కమల.

"మీ రెప్పుడేనా డేవిడ్ కా... ఫీల్డు నవల చదివేరా?"

"డికెన్సుది కదూ? లేదు ఏం?

"అందులో పెగోటీ అని ...దాది వుంటుంది. అదంటే పడి చచ్చే ...ండివా డొకడుంటాడు. వాడి పేరు బార్కిస్. డేవిడ్‌ని బండిమీద తీసుకెళ్తూ ఆ కుర్ర నాగమ్మచేత ప్రియురాలికి సందేశం పంపు తుంటాడు వాడు" అన్నాడు రఘు.

"ఏమనో?" అంది కమల నవ్వుతూ.

"డేవిడ్ బాబూ...,బార్కిస్‌కి యిష్టమే అని చెప్పు. పే .... బార్కిస్ యీజ్ విల్లింగ్."

"ఆ సుంద రేమంటుందీ?"

"సుందరేమిటండీ నా మొహం .... నలభై యేళ్ళు దాటిపోయిన దిమ్మచెక్క. బెల్లంకొట్టిన రాయిలా వులకదు పలకదు. ఒక పక్కే లవ్వూ...విరహమూనూ...." అన్నాడు రఘు.

"బలే బాగుంది కథ...." పకాల్మని నవ్వింది కమల.

"అలా వుంది మీ సలహా. మా పంచలు ఖాళీ చేసిపోతారా పోరా వెధవ ల్లారా అని వాళ్ళంటుంటే .... బార్కిస్ యీజ్ విల్లింగంటూ ... మా కిష్టమేమేం కలిసుంటాం అని చెప్పుదెబ్బలు తింటూ చూర్లుపట్టుకు వేలాడమంటారా? ఇదేం న్యాయమండీ?"

"న్యాయమో అన్యాయమో. మీ గిల్లి కజ్జాలతో దేశం బుగ్గయిపోతోంది. అవ్వా కావాలి, బువ్వా కావాలంటే యెలా? ఏవో కొన్ని వదులుకోవాలి. దానికి మీరు ఊఁ అంటే వాళ్ళెందుకు పొమ్మంటారూ?"

"నిజమే కమలగారూ. దేశమంటే నూటికి తొంభై మంది మనుషులే గదా?"

"కాద నెవరనగలరూ?" అంది కళ్ళు చికిలించి.

"అవుతే...మాదో చిన్నకోరిక."

"ఏమిటో..."

"అందరి క్షేమంకోసం మీరో చిన్న సాయం...త్యాగం చెయ్యక్కర్లేదు. చిన్న సాయం చెయ్యకూడదూ?"

"అదేదో సెలవియ్యండి మరి" అంది.

"ఒక్కరోజు ఫేక్టరీ మూయించండి."

"అదెలాగ?"

"మీ ఆయన్ని మాతో కలవమనండి, మాతో వీధిలోకి రమ్మనండి."

"ఉద్యోగం వూడబీకేసి తన్ని తగిలే స్తారు. బాగుందండో మీ వరస. బతుకో... తక్కువ ఖర్చులా...జాబ్ లేకపోతే బడి తెల్లా మనుషులం మిగుల్తాం. ఎందుకూ? చిప్పట్టుకుని వీధిన పడడానికా?"

"మరింకేమండీ..మేమెన్నెన్ని వదులు కున్నామో మీకేం తెలుసు? మా బతు కంటే మీకు చిన్న విషయం. ఇంకా యేం వదులుకోమంటారండీ .... ఏముంది మా దగ్గర? ఆత్మగౌరవంకూడా వదిలేసుకో మంటారా?"

"ఆత్మగౌరవం...ఆత్మగౌరవం" అని విసుక్కుంటూ "యెందుకండీ యీ ఆత్మ గౌరవం? కూరొండుకుంటారా? మాటలు అన్నం పెడతాయటండీ?" వెక్కిరించింది కమల.

"అవి మాటలు కావు కమలగారూ. మా మనసులు. వాటితో మీరే కూరొండు కుంటున్నారు. అవి గాజువని మరిచిపోయి బంతాడుకుంటున్నారు."

"వంద చెప్పండి, వెయ్యి చెప్పండి రఘుగారూ- మీ తగాదాల్లో దేశం ముక్క లై పోతోందండీ. ప్రొడక్షను లేకపోతే దరిద్రం వెలా తీరుతుందండీ. దాని గురించి ఆలోచించరేం?"

"ఎవరి దరిద్రం గురించి మీ బాధ కమలగారూ?"

"అందరి గురించీ. పంటా పాడీ పెర గాలి. వస్తుసంపద వుత్పత్తి రోజురోజుకీ నూరింతలు వెయ్యింతలు కావాలి. ప్రజల గోడు తగ్గాలి. అంతేగాని, యీ స్ట్రయి కులూ, లాకౌట్లూ ఏమిటండీ గోల?"

"మేం మాత్రం అన్నీ మూసేసి పడుకోమన్నామా? పెద్దల కళ్ళు తెరిపించ డానికి కొద్దిరోజులు ఆపు చెయ్యమన్నాం. ఎత్తేసి వస్తులుండమంటున్నామా? అన్యా యంమీద మేం చేసే యుద్ధాన్నికూడా మీరు అన్యాయమని మసిపూసి మారేడు కాయ చేసేస్తున్నారు."

"ఏమిటండీ మీ వాదనా? ఫేక్టరీలు మూతబడితే ఎంత నష్టం దేశానికీ? పవర్ షార్టేజన్నారు. మా ఫేక్టరీలో ఒక యూనిట్ షట్‌డవున్ చేసేసేరు. ఈ ఏడు కొన్ని లక్షలు లాసట."

"కంపెనీకి లాసొస్తే ... మీ కేం మధ్యనా.. మీది ప్రయివేటు కంపెనీ కూడాను."

"బాగుందండోయ్...మీకేంలాపాస్తే.. మా బోనస్సుల మాటేమిటి?...సునా యేగా?..."

"అదా సంగతి...అలా చెప్పండి.. యింకా దేశం గురించే పాపం ఆరాటప డి పోతున్నారనుకున్నాను..."

"మేం మాత్రం దేశంకాదుటండీ" ఉక్రోషంగా అంది కమల.

"నే నన్నానా?"

"మీదపడి దోచుకోడానికి ... యీ అలగా జనానికి... ఏదో సాకుండాలి...వా రెరుగుదురండీ మీరు చెప్పేవన్నీ.తెలిసుం డే చేస్తున్నారంటారా యీ అల్లరంతా..వాళ్ళ మీరొకరూ తోడు..."

"మేమా?...తాదూ దొంగరం కం వాళ్ళంమేమా?...కలవాళ్ళే లేవదీసేరం టు న్నారు" అన్నాడు రఘు నవ్వుతూ.

"ఎవరూ?...వున్నవాళ్ళెప్పుడూ అల్ల రి పడరు...మూనె వున్న పెంకెప్పుడూ పేలదు..."

"ఏమో మీలాటి పెద్దలే అంటు న్నారు..."

"ఏమో...ఎందుకన్నారో గాని...పో లి సులూ తుపాకులూ వుంతబట్టిగాని... మమ్మల్నిలా బతకనిద్దురా?... తుడిచిపె ట్టే ద్దురు..." అంది.

"యీ వైకుంఠపురంబులో... నగ రిలో...యీ మేలుసౌధంబులో...వున్నా ప మీరు...ఎవడి తరమండీ మీ జోలి కి రావడం?...మీకేం మహరాజులు... ఎన్ని కావలాలూ ఎన్ని పహరాలూ?"

"అవును మాకేం..." నిబ్బరం గా మేకపోతులా హుంకరించింది కమల.

టీపాయిమీద పింగాణీ ప్లేట్లలో వే డి వేడి బజ్జీలుపెట్టి మంచి నీళ్ళ గ్లాసు లుంచింది రమణమ్మ. కాఫీ కలపడా నికి లోపలికి వెళ్ళింది కమల.

ఫ్రిజ్‌లో మంచునీళ్ళు తాగి బజ్జీ నోట్లో పెట్టుకోబోయేడు రఘు. ఒక్క మారు పెళ్ళాం పిల్లలూ కళ్ళ ముందా డేరు. చేతిలో చిల్లిగవ్వలేక పుట్టింట్లో యేం చిన్నతనం పడుతోందో? పండగ రోజుల్లో పిల్లలేం వుసూరు మంటు న్నారో? గడుపుకోలేక పంపేసేడుతను.




దౌర్భాగ్యం గుర్తొచ్చి కడుపులో దేవినట్ట యింది. ఎక్కడో యేదో కెలికినట్టయింది. కలుక్కుమంది మనసు. కళ్ళు తిరుగు తున్నాయి. మొహం తిప్పేసుకుని భుజం మీది చొక్కాతో ఒత్తేసుకున్నాడు.

"అరెరే.... అలా వుంచేసేరేం?.... తినండీ..." రెండు మగ్గుల్లో కాఫీ పట్టు కొచ్చి పెట్టింది కమల.

అన్నీ తెలుసు కమలగారికి...ఎందు కింత దూరంవొచ్చేనో వూహించలేదా? మాటవరసకేనా యోగక్షేమాలు అడ గదేం...? అవసరంవా అని ముందుకి రాదేం?

కాఫీ పొగలు గక్కుతోంది. ఆకలి పేగులు గక్కుతోంది.

పిల్లలు కళ్ళల్లో మెదుల్తున్నారు. రఘూ గుండె మండుతోంది.

"యిప్పుడిప్పుడే టిఫిన్ చేసొచ్చేను. క్షమించండి" తినలేకపోయేడు.

"అయ్యో...మీ కోసం చేయించే నండీ." అంది కమల.

"సారీ...ఎందుకంత శ్రమ తీసు కున్నారు?... మరేమీ అనుకోకండి..."

"పోనీ కాఫీ తాగండి..."

"నో ప్లీజ్..."

"కొంచెం షేర్ చెయ్యండి-"

"నా తరంకాదు...క్షమించాలి..."

"బేడ్ మేనర్స్..." లోలోపల అను కుని పొగలు వూదుకుంటూ సోఫా మీద జారబడి కాఫీసిప్ చేస్తోంది.

నందివర్ధనం కొమ్మమీద కుచ్చుతోక కన బడుతోంది. అడుక్కి తిరిగి వింతలేవో చూస్తోంది ఉడత.

"యీ అల్లర్లకి కారణం... మీ సమస్యకాదు రఘూగారూ...అదొకమిష... అంతే ... అంతే ... మాకు తెలీదను కోకండి..."

"మా సమస్యకాదూ?... మరేమిటం టారూ?..."

"మా సోఫాలమీంచి మమ్మల్ని దింపె య్యాలి...మేమేదో సుఖపడిపోతున్నా మనుకుని మామీదమాత్సర్యం ... కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు..." అంది కమల.

"మీరు సోఫా దిగితే మాకేం కలి సొస్తుందండీ!... మా సమస్య తీరి పోతుందా...?" అన్నాడు రఘు బిత్తర పోయి చూస్తూ.

"చెప్పానుగా...మీరొక పావు...మీ సమస్య ఒక యెర..." అంది ఆకాశం లోకి చూస్తూ.

"మేం పావులమా?...ఎవరి చేతిలో అంటారూ?"

"కొన్ని శక్తులున్నాయ్...అవి మీకంత వేగంగా కనబడవు..."

''ఆకాశంలో వున్నాయా ... పోనీ చెప్పండి వెతుకుతాము...'' బాదొడ్డాడు రఘు.

''చూడండి రఘూ గారూ.. వాళ్ళకి కాదుగదా...వాళ్ళ తలలో జేజమ్మకి తరం కూడాకాదు మా సోఫాలు కాజెయ్యడానికి. అవునుగాని రఘూ గారూ! తుపాకుల్ని చూపేసరికి మీ మహావీరులు దౌడు తీస్తారేంవండీ?'' అని పొగడీసి మరీ నవ్వింది.

''బతుకు తీపి కమలగారూ! పరిగెత్తినంతమాత్రాన వాళ్ళగోడు వెనక ధర్మం లేదంటారా? తుపాకీదే న్యాయమంటారా? తుపాకీలు చూపి నోరుమూసుకుంటే... గోడు లేవనెత్తేవా అంటే రామరాజ్యంలా వుందంటారా?''

''వీరులట..వీరులు మొనగాళ్ళు యుద్ధేరారు. తూటా తుప్పుమంటే కక్కిన వేమల్లా మూలమూలలా నక్కుతారా... సింహాసనాలు కదిపేస్తారట! ...పిరికిస...న్నా..సు...లు.''

తుళ్ళిపడి లేచింది కమల. నాలు కంపిస్తున్నాయి. చూపులు మిరుగుడ్లు పడుతున్నాయి. నోటమాట తడబడి పైకి రావడంలేదు.

''పి...పి...రికి...సన్నా...సులు' కాఫీ మగ్గు తివాసీమీద దొర్లుతోంది.

''ఏంవండీ! ఏంవయింది?'' కంగారు పడ్డాడు రఘు.

''ప్పా...పా...ప్పాప్పా...'' అంది వర్ధనం వేపు బెదురు బెదురుగా చూస్తూ చూపిస్తోంది.

''ఏం మమ్మీ?''పరుగెత్తుకొచ్చి పక్కచచ్చిపోయి తల్లి వేపు చూస్తోంది పాప.

''పాం....పాం...పాం.... సెకూ....రిటీ...ఫో...ఫోన్...'' పాపని దూరంగా తోసేసింది కమల.

కొమ్మ పలవ సందులోంచి పావుంమూతి పొంచి వున్నట్టనిపించింది. రాజు గోడలు దాటి బయటికి పరిగెత్తేడు రఘు.

బొద్దుగా వుబ్బించిన కుచ్చుతోక విదిలించి తుప్పున గెంతింది ఉడత.

''ఓసి, పావూంలేదూ గీవూంలేదం...'' ఉడతండీ!'' కడుపు పట్టుకుని నవ్వుతున్నాడు లోపలికొస్తూ.

''పావుం కాదంటారేవింటండీ.... నా కళ్ళారా చూస్తేనూ...'' వణుకుతోంది కమల.

''ఉడతేనండీ! పావుంకాదు. మీ నీడని చూపి మీరు బెదురుతున్నారు.''

''జే బు రు మ ం టూ తు ప్ప లూ డొంకలూ...పుట్టలమయం'' ఎవరి మీదో విసుక్కుంటోంది కమల.

''ఎప్పటినుండున్నాయో అవీ...మీరు బంగళాలు కట్టుకున్నారని...అవెక్కడికి పోతాయి?''

''పురుగూ పుట్రా చేరితే ఎంత ప్రమాదం..పాపెప్పుడూ అక్కడే ఆట... వద్దంటే వినిపించుకోదు పెంకి ఘటం... కొట్టించి పారెయ్యాలి.''

''అందుకే...వుండుండి బుసలు కొడతాయి.''

''ఎక్కడా? ఏవీ...లేదన్నారు మరి?'' అంది ఆత్రుతగా.

''అవి మీ మనసులో బుసలుకొడుతున్నాయి కమలగారూ! త్రవ్వి పారేస్తాం అంటే తిరగబడవూ...తప్పా?''

''కొట్టించిపారెయ్యాలి .... చీ ద రా చీదరా....'' అంటూ సోఫామీద కూర్చోబోయింది కమల.

కొమ్మమీద ఉడతా, కుచ్చుతోక, పలవ మాటున పావుంమూతీ కళ్ళల్లో మెదిలేయి. సోఫామీద పావుంమూతి చాస్తోంది. జెర్రులు ప్రాకుతున్నట్టనిపించి తుళ్ళిపడింది కమల.

''కూచోండి....ఎందుకా కంగారు?'' అన్నాడు రఘు.

''అబ్బే!...నాకేం కంగారూ..నాకేం.'' సోఫా దగ్గర తచ్చాడింది.

''మీ కళ్ళే చెబుతున్నాయి కమలగారూ! ఓ మారు అద్దంలో చూసుకోండి.''

''నాకేం...నాకేంవండీ.'' నిబ్బరంగా చూడబోయింది.

''మీ కోసం మరో జేజమ్మ దిగి రావాలా కమలగారూ? ఎందుకూ—మరెవరో యెందుకండీ యీ మాత్రందానికీ.. కనీసం...తుపాకీయేనా అక్కర్లేదండీ...''

''ఏవింటి మీరనేది?'' మొహం చిట్లించింది.

''ఏంలేదూ ... కూచోండీ ... నిలబడిపోయేరు...వణికిపోతున్నారేం పాపం?''

''వణుకా!...నేనా...బలేవారే... నాకేంవండీ?'' దమాయించి కూచోబోయింది.

పసిగుండెల పరువం పగిలిపోయి యెక్కడో యెప్పుడో చిమ్మిన రక్తం సోఫామీద మరకలు కడుతోంది. చుట్ట చుట్టుకున్న పావుంలా బుస్సుమంది.

ఉచ్చులు చూపిన పిచ్చుకలా గాబరాపడి గబుక్కున వెనక్కి తగ్గి బెదురు చూపులు చూస్తోంది కమల.

''ఏం .... అలా చూస్తున్నారూ.... కూచోండీ'' మళ్ళీ కంగించేడు రఘు.

''అబ్బ! ఏవింటండీ బాబూ...మీరు మరీనూ...కంగారుపెట్టి చంపేస్తున్నారు.''

''నేనా!''

''ఆం...మీరే...మరెవరూ?'' కోపంగా చూసింది.

''మీ నీడ కమలగారూ...ఉడత...ఉడతండీ... కుచ్చుతోక... పావుం... ఉడతా ఉడతాహూత్'' కళ్ళతో నవ్వుతున్నాడు. రఘు.

తెల్లబోయి చూసింది కమల. పిగ్గుపడిపోయింది.

అప్పటిదాకా తల్లి మొహం చూస్తున్న పాప తలదించేసుకుని బొయికాలుతో ఆడుకుంటున్నట్టు దొంగచూపులు చూస్తోంది. దగ్గొచ్చినట్లు కొంగునోట్లో గుక్కుకుంటూ గరిటతో యేదో కలుపుతోంది వంటింట్లో రవణమ్మ.

పాప, రవణమ్మ, రఘు, అందరూ నలుమూలలనుండీ పక్కున నవ్వుతున్నట్టనిపించింది. తన ఇంట్లోనే తనవిచూసి, నవ్వులు నవ్వులు...చెవులు గింగురుమంటున్నాయి. నేలచూపులు, వాలుచూపులు, దొంగచూపులు....గుండె తూట్లు పడుతోంది.

కళ్ళల్లో కళ్ళుపెట్టి చూస్తున్నాడు రఘు.

''అబ్బ!'' ఉక్రోషంగా బుసకొట్టింది కమల.

పిచ్చి చూపులు చూస్తోంది.

★ ★ ★